ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవీ కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:231 మంగళవారం ,14-10-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం

- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం
- రైతు సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి






**అమరావతి, అక్టోబర్ 13:(లక్ష్యం న్యూస్)**

రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీం7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజధాని పోరాటంలో జోలె పట్టాను**

"రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రార%శీ%భం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చిల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు.రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే"రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని నిలుపుతాం

### :పర్యాకట శాఖ మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి ,అక్టోబర్ 13, (లక్ష్యం న్యూస్)**

అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో ఏపీ ప్రతిపాదనలు సమర్పణ..పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను మంత్రి దుర్గేష్ ప్రజెంటేషన్‌దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉదయ్ పూర్ లో రెండు రోజుల పాటు జరుగనున్న సమావేశాలుమంత్రి దుర్గేష్ తో పాటు ఉదయ్ పూర్ వెళ్లనున్న పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాటఅమరావతి: దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ



ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

## ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం






**విజయవాడ, ,అక్టోబర్ 13, (లక్ష్యం న్యూస్)**

రైతుకు కనీస మద్దతు ధర అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు .రాష్ట్రం లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్ లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఎఫ్ సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 % బ్రోకెన్ తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు. గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్ధతను తెలియజేసిందన్నారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్ కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ: భారత ఆహార సంస్థ ద్వారా ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలుత నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చైర్మన్ చర్చించారు. రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర ) ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగాను సమీక్షించారు.కమిటీ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయ కుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

## అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ప్రారంభించిన హెూం మంత్రి అనిత

- క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది
- పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే పోటీలు
- పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందిలి..హెూం మంత్రి అనిత






**అమరావతి,అక్టోబర్ 13:- (లక్ష్యం న్యూస్)**

అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈరోజు (సోమవారం)ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ..ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం



**విజయవాడ, ,అక్టోబర్ 13, (లక్ష్యం న్యూస్)**

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలపెమ్మెంట్ అధారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారంఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అధారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## నకిలీ మద్యంపై 'సిట్' దర్యాప్తు హాస్యాస్పదం

**తాడేపల్లి:,అక్టోబర్ 13:- (లక్ష్యం న్యూస్)**

యథేచ్ఛగా నకిలీ మద్యం తయారు చేస్తూ, రాష్ట్ర మంతా సరఫరా చేస్తూ.. పూర్తి ఆధారాలతో సహా తమ పార్టీ నాయకులు పట్టుబడినా, ఇప్పటి వరకు నోరు మెదపని సీఎం చంద్రబాబు నాయుడు, హఠాత్తుగా ఈ కేసుపై దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని మాజీ మంత్రులు కె.నారాయణ స్వామి, కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆక్షేపించారు. కేవలం నిజాలు సమాధి చేయడానికి, కేసును నీరు గార్చడం కోసమే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని వారు స్పష్టం చేశారు. గత ఏడాది సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చంద్రబాబు వేసిన సిట్ లన్నీ కేవలం కక్ష సాధింపు కోసం లేదా వాస్తవాలు బయటకు రాకుండా చేయడం కోసమే అని గుర్తు చేశారు.ఈ మేరకు మాజీ మంత్రులు కె.నారాయణస్వామి, కాకాణి గోవర్ధన్ రెడ్డి సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో మాజీ మంత్రులు ఏమన్నారంటే..:రాష్ట్రంలో ఇంత విచ్చలవిడిగా కుటీర పరిశ్రమల్లా యంత్రాలు పెట్టి, నకిలీ మద్యం తయారు చేస్తూ, దాన్ని రాష్ట్రమంతా సరఫరా చేస్తూ పక్కా ఆధారాలతో సహా టీడీపీ నేతలు పట్టుబడ్డారు. నకిలీ మద్యానికి ఇప్పటికే పలువురు బలయ్యారు. అందుకే నకిలీ మద్యంపై నిజాలు నిగ్గు తేల్చేందుకు సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.

# నా పొలాన్ని సర్వే చేసి ఆన్లైన్ ఎక్కించమని

## ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**– ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన శావా నిర్మల**



**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ని కలిసి అర్జీ ఇచ్చిన శావా నిర్మల నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన శావా నిర్మల అనే మహిళ కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది ఆమె భర్త గత పది సంవత్సరాలు క్రితం మరణించాడు ఆమె పూర్వీకుల ద్వారా ఉప్పలపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 232/2%సా% లో ఒక ఎకరా 77 సెంట్లలో నుండి నిర్మల తండ్రి నుండి రాబడిన వాటా 0.58 సెంట్లులో వరి పంట వేస్తూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటుంది. నిర్మలా మాట్లాడుతూ నా తండ్రి కి అప్పట్లో పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చి ఉన్నారు ప్రస్తుతం నేను ఆ భూమికి శిస్తు కడుతున్నాను నా భూమిని సర్వే చేయించి ఆన్లైన్లో ఎక్కించాలని పలుమార్లు నరసరావుపేట తాసిల్దార్ కార్యాలయంలోని సర్వేయార్,మా గ్రామ సచివాలయ అధికారులను కలిసినప్పటికీ ఒకమారు నా తల్లిదండ్రుల మరణ ధ్రువపత్రాలు తేవాలని, ఒక మారు ఆర్ హెచ్ కాఫీ కావాలని, ఇంకా కొన్ని కారణాలు చెబుతూ సంవత్సరాలుగా తిప్పుకుంటున్నారు నాకు నా భర్త లేక నా ఆర్థిక పరిస్థితి బాగాలేక పలుమార్లు తిరిగినప్పటికీ ఆన్లైన్ చేయకపోగా నా భూమి జాయింట్ లో ఉందని అదే భూమి మా పెదనాన్న బాబాయిలకు సంబంధించినది వేరే వారు కొనుగోలు చేసి ఆన్లైన్ చేయించుకొని పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా తాసిల్దార్ కార్యాలయం నుండి తీసుకున్నారు కానీ నాకు మాత్రం ఏదో ఒక సాకుతో కాలయాపన చేస్తున్నారు ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు

# నేడు ప్రపంచ ప్రమాణాల దినోత్సవం




ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని (వరల్డ్ స్టాండర్డ్స్ డే) ప్రతి సంవత్సరం అక్టోబరు 14న నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో స్వచ్ఛంద ప్రమాణాలను అభివృద్ధి చేసే వేలాది మంది నిపుణుల కృషిని గుర్తుచేసుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటుచేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న పంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పడినప్పటికీ, 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చట్టాన్ని ఆమోదించి దానిని శాసనపరమైన సంస్థగా మార్చి, ఐ.ఎస్.ఐ ముద్రను ప్రకటించారు. 1947లోనే భారతీయ ప్రమాణాల సంస్థ తొలిసారిగా బట్టలకు, ఇంజనీరింగ్‌కు రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ మొదటగా మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలో నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో దీనిని అందుకున్నాడు.

# కోడిపందాల స్థావరంపై కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు



**కొల్లిపర అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని అత్తోట గ్రామ శివారులో కోడిపందాల స్థావరంపై కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. కోడిపందాలు అత్తోట గ్రామ శివారులలోని పొలాల్లో కోడిపందాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న ఎస్సై పి కోటేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో కోడిపందాలు నిర్వహిస్తున్నటువంటి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఆరు మోటారు బైకులను రూ.2,300 నగదు, ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో కోడి పందాలు, జూదం, బిళ్ళఆటలు, గంజాయి లాంటి వగైరా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊరుకునేది లేదని ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు.

# ప్రయివేట్ పాఠశాలల సమస్యల పరిష్కరినికి కృషి చేస్తా

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం
వైభవంగా సాగిన ట్రస్మా రాష్ట్ర స్థాయి కార్యవర్గం సమావేశం, అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (లక్ష్యం ప్రతినిధి)**
ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం హామీనిచ్చారు. పంజాగుట్టలోని బి పి ఆర్ విటల్ ఆడిటోరియంలో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, రాష్ట్రస్థాయి అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి అధ్యక్షత వహించి సమావేశాన్ని అధ్యంతం ఉత్సాహంగా సమావేశాన్ని కొనసాగించారు. మొదటగా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , కోశాధికారులు వారి జిల్లాలో గల సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తేవడం జరిగింది. దీనికి రాష్ట్ర పదాధికారులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం వేరకు ప్రధాన కార్యదర్శి ఐ.వి.రమణారావు సరైన సమయం కేటాయించకపోవడం కారణంగా వారు ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారని ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు ప్రకటించి సమయం ఇచ్చి సంఘాన్ని ముందుకు తీసుకుపోయే వారికి ప్రధాన కార్యదర్శి గా అవకాశం ఇవ్వాల్సిందిగా కోరగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి అయినటువంటి ఎన్ వెంకటేశ్వరరావుని ప్రధాన కార్యదర్శిగా , ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి సిరిపురం సత్యనారాయణని, చీఫ్ అడ్వైజర్ గా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి వద్నాల శ్రీనివాస్ ను, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తుమ్మలపల్లి ప్రసాద్ ను, రాష్ట్ర కోఆర్డినేటర్ గా ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి బోసాని బాలరాజు ను రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ గా అదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రతినెల జిల్లాల వారీగా టీచర్స్ ట్రైనింగ్ విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ మరియు పేరెంట్స్ ట్రైనింగ్ కూడా ఇవ్వాలని తీర్మానం చేశారు. తదనంతరం రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథి ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన 303 మంది అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ యాదగిరి శేఖర్ రావు , ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎస్ జయ సింహ గౌడ్, ఫైనాన్స్ సెక్రటరీ రాపోలు విష్ణువర్ధన్ రావు, సీనియర్ కరస్పాండెంట్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి కిషన్ రావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని కార్యవర్గ సమావేశాన్ని మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారీగా పెరిగిన వీధి కుక్కల నివారణ చర్యలకు విజ్ఞప్తి: బొంతు గోవర్ధన్ రెడ్డి

**కొల్లిపర అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని మున్నంగి గ్రామంలో ఈమధ్య కొద్ది నెలలుగా మున్నంగి గ్రామపంచాయతీ పరిధిలో వీధి కుక్కలు భారీ సంఖ్యలో పెరిగిపోయాయి. త్వరలో హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసం ప్రారంభం కాబోతుంది. ఈ నెలలో భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే పూజల కోసం భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు అధికంగా వస్తారు. ఉదయం 4 గంటలకే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. వీధి కుక్కల భయంతో భక్తులు తగ్గిపోయే అవకాశం ఉంది . కనుక మీకు ఉన్న అధికారిక సూచనలు మేరకు వీది కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

# ప్రధాని పర్యటనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది : ప్రత్తిపాటి

- కర్నూల్లో 16న జరిగే ప్రధాని రోడ్ షో, బహిరంగ సభ విజయవంతంపై పత్తిపాడు కూటమి పార్టీల నేతలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.
- దేశంలో ఏ నాయకుడికి సాధ్యంకాని అభివృద్ధి.. సంక్షేమాన్ని మన ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్నందుకు మూడుపార్టీల శ్రేణులు గర్వించాలి : ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట అక్టోబర్ 13 లక్ష్యం న్యూస్**
జీఎస్టీ ఉత్సవ్ లో భాగంగా కర్నూల్లో ఏర్పాటుచేసిన రోడ్ షో, బహిరంగసభకు స్వయంగా దేశ ప్రధాని మోదీ తరలిరానున్న నేపథ్యంలో కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని మూడుపార్టీల నేతలు విజయవంతం చేయాలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆయన సోమవారం పత్తిపాడు శాసనసభ్యులు కే.ఈ.శ్యాంబాబు (శ్యాంకుమార్), ఇతర నాయకులతో కలిసి నియోజకవర్గ కూటమి శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

**సంక్షేమపథకాలపై విస్తృత ప్రచారం మనందరి బాధ్యత..**
ఆర్థిక సమస్యలున్నా కూడా ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, మన నాయకుడు అమలుచేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీశక్తి, తల్లికివందనం, అన్నదాతా సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ అమలు, దీపం 2.0 పథకాలతో పాటు, దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని ప్రత్తిపాటి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటోడ్రైవర్లకు ఇటీవలే రూ.15వేల చొప్పున 2.96లక్షల మందికి రూ.440 కోట్ల వరకు చంద్రబాబు అందించారన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, త్వరలోనే నిరుద్యోగ భృతి కూడా అమలు చేయనున్నారన్నారు.కాస్త ఆలస్యమైనా సరే చంద్రబాబు, లోకేశ్ టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం అందిస్తారు..కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషిచేసిన ప్రతి ఒక్కరికీ మన నాయకులు తప్పక న్యాయంచేస్తారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కాస్త ఆలస్యమైనా టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం పెడతారుగానీ, పస్తులుంచరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మూడుపార్టీల శ్రేణులు ప్రజల సంతృప్తిని గమనించాలని, ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారిని ఆయా పార్టీలు ఎప్పటికీ వదులుకోవని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలతో నాయకత్వాన్ని బలహీనపరిస్తే అంతిమంగా అందరం నష్టపోతామని, ఫలితంగా ప్రజలు.. రాష్ట్రం కూడా నష్టపోతాయన్నారు. మూడుపార్టీల శ్రేణులు ఓర్పుతో ఉండి ప్రధాని రోడ్ షో, బహిరంగసభను దేశం గర్వించేలా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. సమావేశంలో పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యాంకుమార్ (శ్యాంబాబు), తాడేపల్లి గూడెం టీడీపీ ఇన్ ఛార్జ్ వలవల బాబ్జీ, టీడీపీ, బీజేపీ, జనసేన కీలక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ గ్రీవెన్స్ డే లో బారులు తీరిన బాధితులు




**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి**
జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. జిల్లా జిల్లా నలుమూలల నుండి బాధితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ తమ ఫిర్యాదులను జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. స్వయంగా బాధితుల గోడును ఆలకించిన అధికారులు పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు రిఫర్ చేశారు. వివిధ వ్యక్తిగతమైన. భూమి సంబంధమైన,రెవెన్యూ సంబంధమైన, ఆక్రములకు సంబంధించిన,ఇతరత్రా పలు సమస్యలను అధికారులకు విన్నవించారు,న్యాయం చేయాలని కోరారు,జిల్లా ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లేకపోవడంతో అక్కడికి వచ్చిన వారంతా,కూడా జిల్లా కలెక్టరేట్లో తమ ఫిర్యాదులను అందించారు.వివిధ నేర సంబంధిత కేసులను కూడా జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దిగువ స్థాయిలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,సిఆర్డిఏ మీటింగుకు హాజరవడంతో డిఆర్ఓ తో పాటు ఇతర ఉన్నతాధికారులు ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా సమస్యలను నిర్దేశిత కాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జలను సంపూర్ణంగా పరిష్కరించాలని జాప్యం చేయవద్దని హెత ఉ పలికారు.వర్షం వస్తున్నప్పటికీ బాధితులు ఓపిగ్గా రెండు %జీశ్రీనఱ% సమయం వరకు వేచి చూసి ఉన్నతాధికారులకు తమ తమ ఫిర్యాదులను విన్నవించారు.

# మిషన్ లో చేతి వేళ్ళు కోల్పోయి వీధిన పడ్డ బీహార్ కూలీ దంపతులు



**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి**
మిర్చి యార్డు వద్ద హేమంత్ కారం మిల్లులో బీహార్ కు చెందిన కూలీ దంపతులు సంజయ్ సాహు, నర్మదా కూలి పనులు చేస్తున్నారు. అయితే గత నెల 30న విధి నిర్వహణలో ఉండగా మిషన్లో సాహూ చేయబడి మూడు చేతురేళ్ళు తెగిపోయాయి. అనంతరం యాజమాన్యం, తూతూ మంత్రంగా హాస్పిటల్లో చేర్పించి కట్లు వేయించి తీసుకెళ్లారు. అనంతరం ఆయనకు ఇన్ఫెక్షన్ సోకడం, మరోసారి యాజమాన్యాన్ని సంప్రదించినప్పటికీ కూడా, వారు పట్టించుకోలేదు. తొలత ఎంతో కొంత పరిహారం ఇస్తామని చెప్పి నేడు, నీకు దిక్కునచోట చెప్పుకో అంటున్నారని సంజయ్ సాహు వాపోయారు. సోమవారం ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కలిసి నర్మదా సాహూ కుటుంబం, జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు తమ చెయ్యి ఇన్ఫెక్షన్కు గురైందని 3 వేళ్ళు తెగిపోయాయని అయినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకుండా వదిలేశారని. ఇస్తామన్న పరిహారం కూడా ఎగ్గొట్టారని జిల్లా కలెక్టర్ వద్ద వాపోయారు. తమకు యాజమాన్యం నుంచి న్యాయం జరిగేలా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కుడి చేతి వేళ్ళు తిరిగిపోవడంతో, ఎక్కడా పని చేయలేకపోతున్నానని, చేతిలో చిల్లిగవ్వ కూడా లేక తమ కుటుంబం పస్తులు ఉంటుందని కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అభ్యర్థించారు.

# చిన్నారి కీర్తిని ఆశీర్వదించిన మర్రిరాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 13 లక్ష్యం న్యూస్ :**పట్టణంలోని పురుషోత్తమపట్నం వాస్తవ్యులు తోట వెంకట బ్రహ్మస్వాములు కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకుశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై చిన్నారి కీర్తి ని ఆశీర్వదించరు. ఈ వేడుకలో వారి వెంట ఇమ్మడి జానకీపతి , బైరా గోపాలకృష్ణ తదితరులున్నారు.

లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం ,14-10-2025

# నకిలీ మద్యంపై వైయస్సార్సీపీ పోరుబాట

## : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట) అక్టోబర్-13**

నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి... రాష్ట్రమంతా సరఫరా చేస్తూ.... ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు డాక్టర్ శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు.... సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వై.యస్.ఆర్.సీ.పీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు... అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టి... ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసిన సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్.సీ.పీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య.

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ...**

నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, పర్మిట్ రూము లు, బార్లు మరియు బెల్ట్ షా పులలో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి దీని వెనుక ఎంత పెద్ద వారు ఉన్నా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యంపై తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిగేలా చూడాలని... నకిలీ మరియు కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వైన్ షాపుల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలు గుర్తించి అనర్హులను తొలగించాలని అన్నారు. మద్యం షాపులను మళ్ళీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని... పాఠశాలలు, కాలేజీలు, ప్రార్ధన స్థలాలు, పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు మరియు బార్ లైసెన్సులను రద్దు చేయమని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వైఎస్ఆర్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతోమంది అమాయకులు చనిపోయారు. తాళిబొట్లు తెగిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కల్తీ లిక్కర్ వ్యవహారాన్ని ఎంతమాత్రం సాధారణ విషయంగా చూడకూడదు. తూతూమంత్రంగా కమిటీలు వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలి. రాష్ట్రంలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం. రాష్ట్ర మహిళలు సైతం తమ తోబుట్టువులు, భర్తల ప్రాణాలు కాపాడేందుకు వైయస్సార్సీపీతో చేతులు కలపాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, సూళ్లూరుపేట ఎంపీపీ మరియు పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఓట్టూరు కిషోర్ యాదవ్, పార్టీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, పార్టీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, పార్టీ దొరవారిసత్రం మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీలు గడ్డం అరుణ రెడ్డి, కురుగొండ్ల ధనలక్ష్మి, పెళ్లకూరు జడ్పిటిసి సన్నం ప్రిస్కిల్లా, పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, స్థానిక సంస్థల మహిళా ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్సీపీ మహిళా విభాగం నాయకులు, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యం బెల్ట్ షాపులు ఎత్తివేయాలని

## వైయస్సార్సిపి ఆధ్వర్యంలో నిరసన








**తెనాలి అక్టోబర్13(లక్ష్యంన్యూస్)**

రాష్ట్రంలో నకిలీ మద్యంను అరికట్టాలని, బెల్టు షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వైయస్.ఆర్.సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా తెనాలిలో మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ నేతృత్వంలో వైసిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నకిలీ మద్యంను వైన్స్ లలో బార్లలో ఎక్సైజ్ శాఖ అధికారుల ద్వారా విచ్చలవిడిగా అమ్ముతున్నారని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆరోపించారు ,అలాగే ఎక్కడికి అక్కడ బెల్ట్ షాపులు పెట్టి మద్యం విక్రయిస్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో చేపట్టిన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. తెనాలిలోని శివాజీ చౌక్ నుండి ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అక్రమ, కల్తీ మద్యం లేకుండా చూడాలని, బెల్టు షాపులు ఎత్తివేయాలంటూ ప్లకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి నాయకులు అక్రమ సంపాదన కోసం బెల్టు షాపులు ద్వారా నకిలీ మద్యాన్ని ఎక్సైజ్ శాఖ అధికారుల ద్వారా అమ్మిస్తున్నారని ఆరోపించారు. తెనాలిలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అనుమతితో తెనాలి నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు, బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు .నకిలీ మద్యం తాగి పట్టపగలే రోడ్లపై దొర్లుతున్నారని విమర్శించారు. తెనాలి నియోజకవర్గంలో 5వ తారీఖున ఒక్కొక్క మద్యం షాప్ నుంచి నెలకి 70వేలరూపాయలు మామూలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మద్యం దుకాణాల నుంచి లంచాలు తీసుకువటం వల్ల దుకాణదారులు నకిలీ మద్యం కాక నాణ్యమైన మద్యాన్ని ఎలా అమ్ముతారు అంటూ ఆయన ప్రశ్నించారు ఎన్నికల ముందు తెనాలిని మెరుగైన ప్రాంతంగా చేస్తానన్న పౌర సరఫరాల శాఖ మంత్రి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ హామీ ఇవ్వటమేమో గాని మెరుగైన ప్రాంతం కాదు కదా రోడ్లు వేయలేదని రోడ్ల మీద కుక్కలను కూడా పట్టుకోలేని పరిస్థితి ఉందని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్ని రోడ్లు వేసారన్నది మంత్రి మనోహర్ చెప్పాలని అన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మున్సిపాలిటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేశామని, నేడు అభివృద్ధి లేదు సంక్షేమం లేదు రోడ్లు లేవు కల్తీ మద్యం తాగించి ప్రజలు ఆరోగ్యం చెడగొడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు. నకిలీ మద్యం తయారీలో ఉన్న వారందరినీ వెంటనే అరెస్టు చేయాలని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ, మండల పార్టీ నాయకులు దేసు శ్రీనివాసరావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు వైసీపీలో ఇటీవల వివిధ పదవులు పొందిన నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్లకు ఉపాధి మెరుగు -స్వయం ఆధారిత జీవన విధానానికి

## బలపడుతున్న గిగ్ ఎకనామీ..

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

సోమవారం నాడు నందిగామలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయ ఆవరణలో జరిగిన "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా గిగ్ వర్కర్లకు ఉపాధి మెరుగుపరచడంపై, గిగ్ ఎకనామీ ప్రాధాన్యతపై ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమి నేతల సమక్షంలో జీఎస్టీ సంస్కరణలు %-% గిగ్ వర్కర్ల అభివృద్ధి అనే అంశంపై జరిగిన కార్మిక శాఖ వర్కర్ బైక్ ర్యాలీకి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గిగ్ ఎకనామీ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారని, జీఎస్టీ ద్వారా ఈ వర్గానికి మరింత పారదర్శకత, వ్యాపార ప్రోత్సాహం, ఆర్థిక సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వం అందించే పన్ను రాయితీలు, సబ్సిడీలు, రుణ సౌకర్యాలు, సోషల్ సెక్యూరిటీ లాంటి ప్రయోజనాలను వివరించారు. సాంకేతిక ఆధారిత ఉపాధి అవకాశాలు పెరగడంతో గిగ్ వర్క్ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతోందని, నందిగామ నియోజకవర్గంలో కూడా గిగ్ వర్కర్లకు తగిన మార్గదర్శకాలు, శిక్షణా కార్యక్రమాలు అందిస్తామని తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆర్డిఓ,



మున్సిపల్ కమిషనర్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,స్థానిక అధికారులు,కూటమి నాయకులు,వాణిజ్య పన్నుల శాఖ ప్రతినిధులు, కార్మిక శాఖ అధికారులు, గిగ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

**– అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం. – పిజిఆర్ఎస్ లో 152 అర్జీల రాక – జిల్లా కలెక్టరు కృతికా శుక్లా**

**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 152 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో వరుస దొంగతనాలు...

## ఒకే రోజు రాత్రి ఆరు ఇళ్లల్లో వరుస చోరీలు



**కొల్లిపర అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని ఆదివారం అర్ధరాత్రి వరుస దొంగతనాలు జరిగాయి, ఒక్క రోజే ఆరు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. ఇలా ఒకే రోజు రాత్రి ఒకే చోట ఆరు ఇళ్లల్లో దొంగతనాలు జరగటంతో గ్రామస్తులు బయందోళన చెందుతున్నారు. గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఎదురుగా ఉన్న ఇళ్లల్లో వాటర్ ప్లాంట్ వేమారెడ్డి, పుల్లారావు, సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి ల ఇళ్లల్లో దుండగులు పది దొంగతనాలు చేసినట్లు బాధితులు, పరిసర ప్రాంత ప్రజలు తెలిపారు. విలువైన వస్తువులు బంగారం, వెండి, నగదు దొంగిలించారని బాధితులు చెప్పారు. కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు తమ టీమ్ తో దొంగతనం జరిగిన ప్రాంతానికి వెళ్లి అక్కడ ప్రదేశాలని సందర్శించి, భాదితులని చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలని వివరాలు అడిగి తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మీరు మీ ఇళ్లల్లో ఉన్న నగదు, ఆభరణాలను, ఇంకా విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలుపుతూ సాధ్యమైనంత త్వరగా నిందితులను పట్టుకుని బాధితులకు తగిన న్యాయం చేస్తామని, వారి వద్ద నుండి వారు అపహరించి సొమ్మును రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని భరోసా కల్పించారు. నిందితులకు తగిన శిక్ష పడేలా చేస్తామని చెప్పారు.

# ఆభరణాల దుకాణంలో సోదరుడి దందా నుండి కాపాడండి

**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి**



బ్రాడీపేట చంద్రకళ బంగారు ఆభరణాల దుకాణంలో డోగి పర్తి సురేష్,ఆయన సోదరుడు శ్రీనివాసరావులు భాగస్వామ్యంగా దుకాణం నడుపుతున్నారు. అయితే కుటుంబంలో స్వల్ప విభేదాలు రావడంతో శ్రీనివాసరావు,సురేష్ తో వివాదానికి దిగాడు షో రూమ్ లోని ఆభరణాలను బలవంతంగా తీసుకెళ్లారు. ఇదేమని ప్రశ్నించిన సురేష్ను, ఆయన కుటుంబాన్ని పలువురు చేత దాడి చేయించాడు. దాంతో సురేష్ అరండల్ పేట పోలీసులను ఆశ్రయించారు అయితే అక్కడ ఓ ఎస్ ఐ పట్టించుకోకపోవడం, సీఐ ఇరువురు కూర్చొని, మాట్లాడుకోండి అంటూ నాన్చడంతో తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోయారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి విచ్చేశారు అయితే గ్రీవెన్స్ డే రద్దు కావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కు హాజరై అక్కడ తమ ఫిర్యాదును ఉన్నతాధికారులకు అందించారు. అనంతరం వెస్ట్ డి.ఎస్.పి అరవింద్ ను ఆశ్రయించారు. న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో సురేష్ మాట్లాడాడు. తనను తన కుటుంబాన్ని వేధించడమే కాకుండా ఆభరణాల దుకాణంలో ఆభరణాలను బలవంతంగా తీసుకెళ్లిన తన అన్న, శ్రీనివాసరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు సమస్యను పోలీసులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని వాపోయారు జిల్లా ఉన్నతాధికారులు,డి.ఎస్.పి ఇప్పటికైనా తమ గోడును ఆలకించి తమకు న్యాయం చేయాలని సురేష్ అభ్యర్థించారు.

# సత్తనపల్లి మున్సిపాలిటీ అధికారులు

## ఎస్సీలపై బీసీలపై వేధింపులు ఆపాలి



**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**

సత్తనపల్లి మున్సిపాలిటీ అధికారులు వేధింపులు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ డిమాండ్ చేశారు ఈరోజు నరసరావుపేట కలెక్టరేట్లో జరిగిన ప్రజా పరిష్కార వేదిక నందు దాసరి పుల్లమ్మ మరియు కొండలురావు గత 30 సంవత్సరాల నుండి పూరిగుడిశా నందు నివాసం కొనసాగిస్తున్నారు ఇటీవల కాలంలో కురిసిన వర్షాల కారణంగా గుడిసె కూలిపోతే తిరిగి గుడిసె నిర్మించుకునే క్రమంలో సత్తెనపల్లి మున్సిపాలిటీ టి పి ఓ పనులను ఆపించేసి అక్కడే నుంచి ఖాళీ చేయాలని అధికారులను పంపించి భయభ్రాంతులకు గురి చేయటం కరెక్ట్ కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఎన్నో సంవత్సరాల నుండి సెంటు అర సెంటు లో గుడిసె లు కట్టుకొని ఉన్నవారిపై మున్సిపాలిటీ అధికారులు వేధింపులకు గురి చేయటం కరెక్ట్ కాదని ఎమ్మార్పీఎస్ఎస్ ద్వారా మేము డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు, అగ్ర కులస్తులు ఎకరాలు ఎకరాలు కోట్లు విలువ చేసే భూములను దొంగ పత్రాలతో దోచుకు పోతుంటే అధికారులు మాత్రం పట్టించుకోరు కానీ ఎస్సీలు బీసీలు నివసిస్తున్న నాగన్న కుంట కబేర్ల దారిలో గత 30 సంవత్సరాలు గ నివసిస్తున్న వారిపై మున్సిపాలిటీ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు వీరిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ప్రజా సంఘాలు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీలు ఎస్టీలు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు

# కల్వర్టుల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలులిస్తే కఠిన చర్యలు



**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి**

గుంటూరు నగరంలోని 25 వ డివిజన్ వి.ఐ.పి రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించి, కల్వర్టు పనులు త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి, తదుపరి కావేరి నగర్ నందు మురుగునీటి పారుదల సరిగా జరుగుట లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో, సదరు ప్రాంతంలో పర్యటించి పరిసరాలను పరిశీలించి, మురుగు నీటిపారుదలకు నూతనంగా %జజ% డ్రైన్లు నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, ఇంచార్జ్ %బాజు% సుందరరామిరెడ్డి, %జుజు% కోటేశ్వరరావు, %బాజు% ప్రసాద్, సచివాలయాల కార్యదర్శులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం ,14-10-2025

# పల్నాడులో కలకలం...

## మరో 'మెలియా యిడోసిస్' కేసు!

- వెల్దుర్తి మండలం దావుపల్లి తండాలో ప్రమాద ఘంటికలు
- నెల రోజులుగా నరకయాతన అనుభవించిన బాధితుడు
- అరుదైన బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్.. చికిత్స కోసం గుంటూరుకు తరలింపు
- వైద్యారోగ్య శాఖ హడావుడి.. డీఎంహెచ్‌ఓ రవి ప్రత్యేక పర్యటన

**మాచర్ల రూరల్ లక్ష్యం**

పల్నాడు జిల్లాను అరుదైన 'మెలియా యిడోసిస్' వ్యాధి మళ్లీ పలకరించింది. ఇప్పటికే కేసులు నమోదై ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో, తాజాగా వెల్దుర్తి మండలం, దావుపల్లి తండా గ్రామంలో మరో కేసు వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన రమావత్ హర్యానాయక్ (35) అనే వ్యక్తి ఈ భయంకరమైన బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డారు.

**నెల రోజులుగా తీవ్ర జ్వరం..**

హర్యానాయక్ నెల రోజులుగా తీవ్ర జ్వరం, కీళ్ల, ఒంటి నొప్పులతో నరకయాతన అనుభవించారు. ఎర్రగొండపాలెం లో స్థానిక చికిత్స తీసుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. రోజురోజుకూ ఆరోగ్యం క్షీణించడంతో.. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు అతన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు నిర్వహించిన క్షుణ్ణమైన పరీక్షల్లో హర్యానాయక్‌కు మెలియాయిడోసిస్ సోకినట్లు నిర్ధారించారు. వెంటనే బాధితుడిని మరింత మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరులోని ఎన్నారై ఆసుపత్రికి తరలించారు.

**డీఎంహెచ్‌ఓ అత్యవసర పర్యటన**

జిల్లాలో కేసులు నమోదవుతుండడం తో జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ రవి ప్రత్యేక దృష్టి సారించారు. దావుపల్లి తండా గ్రామాన్ని అత్యవసరంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తుల్లో నెలకొన్న భయాందోళనను గమనించి ఆయన వారికి ధైర్యం చెప్పారు. "మెలియాయిడోసిస్ అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ మాత్రమే. ఇది అంటువ్యాధి కాదు. దీనిపై ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు," అని స్పష్టం చేశారు.

**యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు**

వ్యాధి ప్రధానంగా కలుషిత నీరు, మట్టి ద్వారా వ్యాపిస్తుందని వైద్యులు గుర్తించడంతో, వైద్య, ఆరోగ్య సిబ్బంది వెంటనే



అప్రమత్తమయ్యారు. దావుపల్లి తండా గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. వీధులు, మురికి కాలువలపై బ్లిచింగ్ పౌడర్ చల్లారు. గ్రామ తాగునీటి వనరులను శుభ్రం చేసి, నీటిని క్లోరినేషన్ చేశారు. తాగునీటి శుభ్రత, వ్యక్తిగత పారిశుద్ధ్యంపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లాలో వరుసగా నమోదవుతున్న ఈ కేసులు స్థానిక ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయేమోనని జిల్లా యంత్రాంగం నిశితంగా పరిశీలిస్తోంది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, అక్టోబరు 13 లక్ష్యం ప్రతినిధి :**
ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. సోమవారం మంగళగిరి మండలం కాజా గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు దశలు, సిబ్బంది చేపట్టాల్సిన అంశాలు, పరికరాల పనితీరు, రైతులకు చేసే సూచనలు, బస్తాలు ఏర్పాటు, రవాణా ఛార్జీల చెల్లింపు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సిబ్బందికి గల అవగాహనను పరిశీలించారు. సమీపంలో ఉన్న వేయింగ్ బ్రిడ్జిని స్వయంగా తనిఖీ చేసి లెక్కింపు విధానాన్ని పరిశీలించారు.
అన్నదాతకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైతు వద్ద ఎంత ధాన్యము వస్తుందో ముందే పరిశీలించి, దానికి కావలసిన గోనె సంచులు ముందే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ వ్యవసాయ అధికారులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు నియమించిన సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు సృష్టించరాదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వి.ఏ.ఏ. లు జాగ్రత్త వహించాలని, రైతులకు ఎంతో ఓర్పుగా సమాధానం చెప్పాలని వారిని ఆదేశించారు. ఈ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రతి మండలంలో మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని, దానికి తగిన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు వారి ధాన్యాన్ని దళారుల ద్వారా అమ్మి మోసపోకుండా తగిన ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా చేయాలని, అలా కాని పక్షంలో ఆయా సిబ్బంది మీద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి అధికారి భాధ్యత వహించాలని, ఏ ఒక్క రైతుకూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వేర్వేరు స్థాయిలో భాగస్వాములు కానున్న వ్యవసాయ, రెవెన్యూ, రోడ్డు రవాణా, లీగల్ మెట్రాలజీ, వివిధ శాఖల వారందరూ పరస్పర సహకారంతో వ్యవహరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా సూచించారు.

# విజ్ఞాన్ ఫార్మసీ - అమెరికా టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం

**చేబ్రోలు అక్టోబర్ 13 లక్ష్యం న్యూస్ ::**
చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల మరియు అమెరికా, పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా టెంపుల్ యూనివర్సిటీతో ఫార్మ్.డీ ప్రోగ్రామ్‌కు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న భారతదేశంలోని మొట్టమొదటి సంస్థగా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అకాడెమిక్ పథకాలు చేపట్టడంతో పాటు, సాంస్కృతిక మరియు ఇంటర్ డిసిప్లనరీ అవగాహనను పెంపొందించనున్నామని తెలిపారు. అలాగే పాఠ్య ప్రణాళికలను సంయుక్తంగా రూపకల్పన చేసి, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్సులు నిర్వహించే యోచనలో ఉన్నామని వివరించారు. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల విద్యాసంస్థల మధ్య విద్యా, సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని, విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రపంచస్థాయి అనుభవాలు, పరిశోధనల్లో పాల్గొనే అవకాశాలు పొందుతారని తెలిపారు. టెంపుల్ యూనివర్సిటీ 1884లో స్థాపించబడిన 130 సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యాసంస్థగా డాక్టర్ రత్తయ్య తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో 30,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇటలీ, జపాన్‌లలో కూడా దీని క్యాంపసులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికాలోని జాతీయ విశ్వవిద్యాలయాల్లో టాప్ 50 పబ్లిక్ స్కూల్స్, టాప్ 100 నేషనల్ యూనివర్సిటీల్లో స్థానం సంపాదించిందని, 17 కాలేజీలు, 640కి పైగా అకాడెమిక్ ప్రోగ్రామ్‌లు కలిగి ఉండి, ఆర్1 రీసెర్చ్ క్యాటగరీలో ఉందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందాన్ని సాధ్యమయ్యేలా చేసినందుకు ఫార్మ్.డీ ప్రోగ్రాం డీన్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయులు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.




అవగాహన ఒప్పందాన్ని సాధ్యమయ్యేలా కృషి చేసిన ఫార్మ్.డీ ప్రోగ్రాం డీన్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటిని అభినందిస్తున్న విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

# వితంతువుల సొమ్ము గుంజుతున్న మాయగాళ్లు!

- సీఎం ఫొటోతో నకిలీ దరఖాస్తులు..
  రు 50 నుంచి రూ100కు విక్రయం
- 'వితంతు పింఛను పథకం' పేరుతో దందా
- ముందుగా రూ2 వేలు ఇవ్వాలని దళారుల డిమాండ్
- 'ఆ పథకం లేదు.. మోసపోవద్దు' తాసిల్దార్ కిరణ్ కుమార్

**మాచర్ల రూరల్ లక్ష్యం**

నిస్సహాయ స్థితిలో ఉన్న వితంతువులను లక్ష్యంగా చేసుకొని కొందరు కేటుగాళ్లు మాచర్ల లో భారీ మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోతో కూడిన నకిలీ దరఖాస్తు ఫారాలను సృష్టించి, 'వితంతు పింఛను పథకం' పేరుతో దందాకు తెరలేపారు. ఫొటోస్టాట్, (ఇంటర్నెట్) కేంద్రాల వద్ద ఈ ఫారాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**ఫారం కొనుగోలుకే రూ100 ఖర్చు**

ఒక్కో దరఖాస్తు ఫారాన్ని ఏకంగా ?50 నుంచి ?100 వరకు వెచ్చించి వితంతువులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో పాటు దరఖాస్తును నింపడానికి, మరణ, నివాస ధ్రువపత్రాలు (డెత్, రెసిడెన్స్ సర్టిఫికెట్లు) పొందడానికి, ఇతర కాగితాల కోసం వారు మరికొంత సొమ్ము ఖర్చు చేయాల్సి వస్తోంది.

**రూ2వేలు 'కట్' డిమాండ్!**

ఈ మోసగాళ్ల దందా ఇంతటితో ఆగడం లేదు. పథకం కింద ముందుగా తమకు 'కమీషన్'




కింద ?2 వేలు ఇవ్వాల్సిందేనని దళారులు, మాయగాళ్లు నిస్సిగ్గుగా డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారు.

**పథకం లేదని చెప్పినా...**

అసలు ఆ పథకమే లేదని కార్యాలయ సిబ్బంది చెబుతున్నప్పటికీ, తాము డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసిన కాగితాలను కార్యాలయంలో పెట్టమని వితంతువులు, వారి తరపున వచ్చిన వారు దయనీయంగా వేడుకుంటున్నారు.

**'ఎన్ఎఫ్‌బీఎఫ్' అమలులో లేదు: తాసిల్దార్ కిరణ్ కుమార్**

'నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్' లేదా ఎన్ఎఫ్‌బీఎఫ్ తరహాలో వితంతువులకు రాష్ట్రంలో ప్రస్తుతం ఎలాంటి పథకం అమలులో లేదని తాసిల్దార్ కిరణ్ కుమార్ , గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షకులు స్పష్టం చేశారు. పేద, అమాయక వితంతువులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, వారికి ఎలాంటి డబ్బులు ఇవ్వొద్దని వారు గట్టిగా సూచిస్తున్నారు.

# ఎం ఏ ఎం కళాశాల నందు

## ఇంటర్నేషనల్ డే ఫర్ డిజాస్టర్ రెడ్యూషన్ ప్రోగ్రాం

**- ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు పాల్గొన్నారు**








**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
స్థానిక కేసానుపల్లి లో గల ఎంఏఎం కళాశాల నందు ఇంటర్నేషనల్ డే ఫర్ డిజాస్టర్ రెడ్యూషన్ ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు ఎంఏఎం కళాశాలల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఉద్దేశించి విపత్తు వచ్చినప్పుడు నష్టాన్ని తగ్గించటం వనరులను సమన్వయం చేయటం ప్రణాళిక రూపొందించడం విపత్తుని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండటం ఇలాంటి అంశాల గురించి స్టూడెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఇంతకుముందు కరోనా వచ్చినప్పుడు వరదలు వచ్చినప్పుడు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా ఆ విపత్తును ఎదుర్కొన్నారు స్టూడెంట్స్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ మెన్ పెనుమాక వెంకటేశ్వరరావు, సతీష్ బాబు,ఈ కార్యక్రమానికి విచ్చేసి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ దొండేటి చంద్రారెడ్డి, రామాంజనేయులు, అగ్రికల్చర్ ప్రిన్సిపల్ గోపి, ఫ్యాకల్టీ స్వాతి, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్సీ మాణిక్యాలరావు శత జయంతి ఉత్సవాలు



**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి.**
అధ్యాపక ఉద్యమ నేత,మాజీ ఎమ్మెల్సీ ఎంజే మాణిక్యరావు శతజయంతి ఉత్సవాల పోస్టర్ ను మాజీ ఎమ్మెల్సీ కేయస్ లక్ష్మణరావు సోమవారం గుంటూరు ఏసి కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపల్ మోజస్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ మాణిక్యరావు ఎయిడెడ్ విద్యా సంస్థలు అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఎంజేఎమ్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకే శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏసీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే మోజెస్,విజయ్ కుమార్,

# ఎం ఏ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

**బెంగళూరు చెందిన క్యుస్పైడర్స్ సంస్థకు ఎన్నికైన నలుగురు విద్యార్థులు**







**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
, కేసానుపల్లిలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (%జూజు%) విద్యార్థుల కోసం ప్రముఖ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ సంస్థ %ఝూ×ఐజు=ూ% బెంగళూరు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ డ్రైవ్ మా కళాశాల విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మా కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మొత్తం 4 మంది విద్యార్థులు ఎంపికయ్యారు కళాశాల డైరెక్టర్ దారువూరి శ్రావ్య మాట్లాడుతూ, "మా విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం మాకు గర్వకారణం. ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత, మరియు ప్లేస్‌మెంట్ విభాగం కృషి ఫలితం" అని తెలిపారు ఎం ఏ ఎం విద్యాసంస్థల అధినేత రామ శేషగిరిరావు మాట్లాడుతూ "%వీ.ూ.వీ% మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కెరీర్ అభివృద్ధి కోసం పరిశ్రమ అవసరాలకు తగిన శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలను ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ కోసం ఆహ్వానిస్తాము" అని పేర్కొన్నారు, ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ, "ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి ?4 లక్షల వేతన ప్యాకేజీ లభిస్తోంది. ఇది మా కళాశాల నాణ్యతా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. మా విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి జె. రవిశంకర్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు రాధిక, సితార, మరియు నవీన్, పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం ,14-10-2025

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దొండగలను వెంటనే అరెస్టు చేయాలి -ఎమ్మార్పీఎస్ఎస్

## ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ





**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నర్సరావుపేట ప్రజా పరిష్కార వేదిక నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి బుంగ సంజీవ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి . ఎం రమేష్ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లా లో అధ్యక్షులు చింతరాల మీరయ్య మాదిగ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ని కలిసి ఆర్జి ఇవ్వటం జరిగింది, అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికిని నిప్పు అంటించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాను అని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవరపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దోషలను వారి వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని కోరారు రాష్ట్రంలో ఇలాంటి పరిణామా లు పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు అంబేద్కర్ విగ్రహం మీద దాడి జరుగుతుంటే ఇక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ప్రజల పరిస్థితి ఏంటి అని అంటూ ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన విషయం ఉంది, కచ్చితంగా దీన్ని దృష్టిలో అంబేద్కర్ విగ్రహం మీద దాడి చేసి నిప్పు పెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అందరూ కూడా అంబేద్కర్ ఆశయాలను గౌరవించే విధంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపోగు రమణారావు మాదిగ, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు సురభి కోటేశ్వరరావు మాదిగ, ఈపూరు మండల అధ్యక్షులు ముప్పాళ్ళ పెద్ద గురవయ్య, నాదెండ్ల మండలం నాయకులు బొంత సాగర్ బాబు, సత్తనపల్లి మండల నాయకులు ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్రాగు నీటిని పరిశీలించిన అధికారులు




**కొల్లిపర అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**
ఈ రోజు మండలములో వివిధ గ్రామ పంచాయతీలలో %ూా.=. ాఅవ ూాజూజూ% నందు నమోదు పై పరిశీలించుటకు తాడేపల్లి పంచాయతీ రాజ్ కమీషనర్ వారి కార్యాలయము నుండి అసిస్టెంట్ డైరెక్టర్ సాయి లహరి, పి.యస్. టీమ్ మెంబర్ నాగేంద్ర మరియు రవి కుమార్ %ూా.=. ాఅవ ూాజూజూ% నందు మంచినీటి పరిశుభ్రత నమోదు పరిశీలించుట జరిగినది. ఈ రోజు ఈ కార్యక్రమంలో భాగంగా కొల్లిపర గ్రామ పంచాయతీ నందు మంచినీటి ట్యాంక్ ను మరియు మున్నంగి గ్రామ పంచాయితీ నందు మంచినీటి ట్యాంకును పరిశీలించుట జరిగినది. ఈ కార్యక్రమంలో వీరుతో పాటుగా ఎంపీడీవో వి.విజయ లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్.భార్గవ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇంకా ఇతర అధికారులు ఈ కార్యక్రమమునకు హాజరైనారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

## మూడు ఫిర్యాదులు నమోదు

## - మాచర్లలో తాసిల్దార్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**మాచర్ల: అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**
మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచర్ల పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో తాసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+ =ూ%) కార్యక్రమంలో మొత్తం మూడు ఫిర్యాదులు నమోదైనట్లు తెలిపారు. వాటిలో 1. వితంతు పింఛన్, 2. వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తులు ఉన్నాయన్నారు. మూడో ఫిర్యాదు మాచర్ల మండలం హసనాబాద్ తండా గ్రామానికి చెందిన గుండురం నాయక్ నుంచి వచ్చిందని వెల్లడించారు.
భూమి సమస్యపై ఫిర్యాదు:నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తన పొలం గల్లంతైందని, దానికి బదులుగా నూజెండ్ల మండలంలో ఇచ్చిన భూమి వ్యవసాయానికి పనికి రావడం లేదని గుండురం నాయక్ తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలమైన భూమిని మాచర్ల పరిసర ప్రాంతాల్లో తనకు కేటాయించాలని ఆయన తాసిల్దార్‌ను కోరారు.పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసి, సంబంధిత గడువులోగా పరిష్కరిస్తామని తాసిల్దార్ కిరణ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్
- ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 117 ఫిర్యాదులు రాక

**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
వినుకొండ పట్టణమునకు చెందిన కంచర్ల కోటేశ్వరమ్మ భర్త అయిన కృష్ణ లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు,ఫిర్యాది భర్త లారీ కొనుగోలు చేసుకోవాలని ముప్పాళ్ళ మల్లికార్జున రావు అను అతనిని తనఖా పెట్టుకొని డబ్బులు ఇప్పించమని అడగగా, ముప్పాళ్ళ మల్లికార్జునరావు ఎండ్లూరి అరుణ అను ఆమెను అడుగగా ఆమె ఒప్పుకొని ఫిర్యాది ఇంటి పత్రాలను ఎండ్లూరి అరుణ తనఖా రిజిస్ట్రేషన్ చేసుకుని 5,75,000/- రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు, ఫిర్యాది ది.20.09.2025 వ తేదీన తన తనఖా అప్పు మొత్తం చెల్లించి తనఖా రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొని తన రిజిస్టర్ కాగితాలను ఇవ్వమని అడగగా అదిగో,ఇదిగో ఇస్తాను అని చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు, అసలు విషయము గురించి ఫిర్యాది విచారించుకోగా ఎండ్లూరి వెంకట్రావు, ఆమె భార్య అయిన ఎండ్లూరి అరుణ మరియు ముప్పాళ్ళ మల్లికార్జునరావు ముగ్గురు కలిసి ఫిర్యాదిని తనఖా రిజిస్ట్రేషన్ అని చెప్పి ఫిర్యాది ఆస్తిని అమ్మినట్టుగా విక్రయ రిజిస్ట్రేషన్ చేయించుకుని మోసం చేసినట్లు, ఆ విషయమై ఫిర్యాది గట్టిగా నిలదీయగా పై ముగ్గురు ఫిర్యాదిని మరియు ఫిర్యాది భర్త పైకి వచ్చి కొట్టి వారి ఇష్టం వచ్చినట్లుగా అసభ్యకరంగా తిట్టినట్లు,అందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. బొల్లాపల్లి మండలం షోలాయపాలెం గ్రామానికి చెందిన గుంజా వెంకటేశ్వర్లు అను అతను తన స్వార్జితం తో 8 ఎకరాల భూమి మరియు నాలుగు ఇండ్లను నిర్మించుకొన్నట్లు, ఫిర్యాది కి ఇద్దరు ఆడ, ముగ్గురు మగ సంతానం కాగా ఇద్దరు ఆడపిల్లలకు వివాహం చేసినట్లు,8 ఎకరాల భూమిని తన ముగ్గురు కుమారులు అయిన గుంజా బాల గురవయ్య, గుంజా చిన వీరయ్య, గుంజా కోటయ్య అను వారికి వ్రాసి ఇచ్చినట్లు, ఐదు సంవత్సరముల క్రితం ఫిర్యాది భార్య అనారోగ్యంతో చనిపోయినట్లు,అయితే ఈ మధ్యన ఫిర్యాది కి క్యాన్సర్ వచ్చినట్లు డాక్టర్లు తెలుపుగా చికిత్స నిమిత్తం తన వద్ద ఉంచుకున్నటువంటి భూమిని అమ్ముకోనివ్వకుండా ముగ్గురు కుమారులు ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఆస్థిని అమ్ముకోవడం కొరకు వారి నుండి రక్షణ కల్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. దుర్గి గ్రామానికి చెందినటువంటి శ్రీరామ్ సాయి చక్రవర్తి అను అతను ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, అదే సమయంలో దుర్గి మండలం కోలగుట్ల గ్రామానికి చెందిన శ్రీ కర్రావుల శ్రీకాంత్ అను అతను పరిచయమైనట్లు, కర్రావుల శ్రీకాంత్ ఫిర్యాది తో నీకు ఉద్యోగం ఇప్పిస్తాను, నాకు తెలిసినవారు పెద్దవారు ఉన్నారు అని చెప్పి 2,00,000/- రూపాయలు ఇస్తే సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఫిర్యాదు వద్ద 2,00,000/- రూపాయలు తీసుకున్నట్లు,ఇప్పటికీ సంవత్సరం దాటిపోయిననూ ఉద్యోగం గురించి అడుగుతుంటే చూస్తాను అని చెప్పి తప్పించుకు తిరుగుతున్నట్లు, అయితే ఫిర్యాది ఉద్యోగం వద్దు డబ్బులు ఇవ్వమని అడిగితే డబ్బులు లేవు, వరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నందుకు గాను శ్రీ కర్రావుల శ్రీకాంత్ మీద చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. రెంటచింతల కు చెందిన ఎర్రపాటి.లక్ష్మీ రాజ్యం అను ఆమె టైలరింగ్ చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు, ఫిర్యాది తన టైలరింగ్ షాప్ మీద తుమ్రకోట యూనియన్ బ్యాంక్ నందు 5,60,000/- రూపాయలు నగదు ముద్ర లోన్ తీసుకున్నట్లు,ఆ నగదును %యాశాఖదీజు జుత్వతీజూతీఅంవం ాతీఅఱఖ్వ ాఅఎ్వస జశీఎజుఖఅం% పేరు మీద %దీ%.శ్యామ్ రాజు అను అతని అకౌంట్లో సదరు డబ్బులు పడగా, ఫిర్యాది



కు మూడు లక్షల రూపాయలు విడతల వారీగా ఇచ్చినట్లు, శ్యామరాజు అను అతను స్వగ్రామం గిద్దలూరు కాగా గుంటూరు లో నివాసం ఉంటున్నట్లు, అతను మిగిలిన 2,60,000/- రూపాయలు నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు, డబ్బులు అడిగితే ఏమి చేసుకుంటావో చేసుకో అంటున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. శావల్యపురం మండలం మతుకుమల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట.సంపంగిరావు అను అతను ఆన్లైన్ మార్కెట్ చెక్ చేస్తుండగా ఒక ఫోన్ నెంబరు కలిసినట్లు,ఆ ఆన్లైన్ ఫోన్ నెంబర్ నుండి ఒక స్త్రీ మాట్లాడి ఆమె పేరు %ు%.లావణ్య అని చెప్పినట్లు, వారిది రైస్ బిజినెస్ అని వారి వ్యాపారంలో పెట్టుబడి పెడితే 3 నెలలకు డబల్ వస్తుందని చెప్పగా ఫిర్యాదు కి గతం లో అప్పులు ఉన్న కారణంగా ఆ అప్పులు తీర్చుకోవడం కొరకు మళ్లీ వేరే వారి వద్ద అప్పు తెచ్చి 7,00,000/- రూపాయలు బ్యాంకు లో వారు చెప్పిన అకౌంట్ కు డబ్బులు కట్టినట్లు, డబ్బులు కట్టిన రెండు నెలల వరకు ఫోన్ ద్వారా కాంటాక్ట్ లో ఉండి తరువాత ఫోన్ కాంటాక్ట్ లో లేనట్లు అంతట తాను మోసపోయానని ఫిర్యాదు తెలుసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.

# బియ్యం సరఫరా చేసే వాహనాల తనిఖీకి విశాఖలో మూడు అంతర్గత చెక్పోస్టులు.

- అక్రమ బియ్యం రవాణాకి మొబైల్ రాపిడ్ కిట్లతో చెక్
- "ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తాం
- : మంత్రి నాదెండ్ల మనోహర్



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 13**
బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖపట్నం పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం ఉదయం స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంత్రి మనోహర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని ,33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారు. పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నదని, ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిడ్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే ఈ ద్రావణాలు చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని, ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి, సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారన్నారు. కాకినాడ పోర్ట్ లో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు,వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు.,మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టు ల నుండి అక్రమ రవాణా జరగ కూడదని ,చెక్ పోస్టు లు ఏర్పాటు చేశామని,ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే, ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని, కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని



కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. పోర్టిఫైడ్ బియ్యం లో పోషక విలువలు ఉంటాయి.రాపిడ్ కిట్ తో పిడిఎఫ్ బియ్యం గుర్తించే విధానాన్ని కమిషనర్ సౌరబ్ గౌర్ విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని, వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతార న్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ ఎండి మన్జీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 20వేలు వస్తాయని మోసపోవద్దు

## - దళారులను నమ్మవద్దు:

## తహసిల్దార్ కిరణ్ కుమార్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్ బీఎస్) కింద ప్రభుత్వం వితంతువులకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వస్తాయని చెప్పే దళారులను నమ్మి మోసపోవద్దుని తహశీల్దార్ కిరణ్‌కుమార్ తెలియపరిచారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొంతమంది దళారులు వితంతువులను నమ్మబలికి, ఫారం పూర్తి చేసి, తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించి దగ్గరుండి మీకు నగదు వచ్చేలా చేస్తామంటూ, 500 నుంచి 2000 రూపాయల వరకు నగదు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందిన్నారు. ఆ స్కీమ్ గురించి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేవని, కావున దళారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తహసిల్దార్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసే దళారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేస్తారని కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. అలానే ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు కొరకు ధరఖాస్తులు చేసుకునేందుకు, ఎవరికైనా రెవిన్యూ సమస్యలు ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసిల్దార్ కిరణ్ కుమార్

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని యూటిఎఫ్ మండల అధ్యక్షులు షేక్. నజీర్ అన్నారు. మెగా డీఎస్సీ 2025 ద్వారా నూతన ఉపాధ్యాయులుగా మాచర్ల మండలం లో వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయలకు సోమవారం మాచర్ల మండల యూటిఎఫ్ నాయకులు అభినందనలు తెలియజేయపరిచారు. విద్యార్థులకు బోధించడం, వారిని క్రమశిక్షణతో ఉంచడం, వారికి సరైన ప్రవర్తన నేర్పడం, మంచి పౌరులుగా తీర్చిదిద్ది, ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన వుందని యూటిఎఫ్ నాయకులు అన్నారు. విధుల్లో ఎమైనా అటంకాలు, ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ఆదినారాయణ,కేశవరెడ్డి, ముస్తఫా, కబీర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్న యూటిఎఫ్ నాయకులు

# ప్రజా దర్బార్ కి వచ్చే వినతుల పరిష్కరించటానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 13**

వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిని పరిష్కరించటానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన ఛాంబర్ లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజా దర్బార్ కి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేసి, నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు.అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిచిందని, %బూ=బూ%-



2020 పథకానికి కొనసాగింపు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం 6 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ -3, ఎస్టేట్-2 , ఇంజనీరింగ్- 1 చొప్పున



వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేష్ , ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ ఇతర విభాగ

# నకిలీ మద్యంపై వైకాపా నిరసన

## మాచర్లలో ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం

**మాచర్ల, అక్టోబరు 13 లక్ష్యం**

రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నకిలీ మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపిస్తూ, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.నకిలీ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్రాన్ని 'మద్యంతర రాష్ట్రం'గా మారుస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐ వెంకటరమణకు వైకాపా నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు గారు, కౌన్సిలర్లు గురవయ్య , సంతోష్ , సుందర్ రావు , షేక్ అబ్దుల్ జలీల్, సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి,



జిల్లా యూత్ నాయకులు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు, జిల్లా మహిళా నాయకురాలు అనంత రావమ్మ, రూరల్ మండలం కన్వీనర్ శివలింగం, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాశ్ రెడ్డి, మల్లెల శీను, గొబ్బూరి ఆదయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే నకిలీ మద్యం విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం ఇకనైనా మానుకోండి కిర్రాక్ ఆర్పి

**తెనాలి అక్టోబర్13(లక్ష్యంన్యూస్)**

కూటమి ప్రభుత్వం పైన చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా చేస్తున్న విమర్శలపై కిరాక్ ఆర్ పి ప్రతి విమర్శలు చేశారు. తెనాలిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చిన కల్తీ మద్యం విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సీరియస్ గా స్పందించి తగు చర్యలు తీసుకునేందుకు సిట్ వేశారని. అలాగే నకిలీ మద్యంకు చెక్ పెట్టేందుకు యాప్ కూడా తీసుకువచ్చారని కిరాక్ ఆర్పి అన్నారు. ఇదే గత ప్రభుత్వంలో చూస్తే గంజాయి, నాటు సారా నకిలీ మద్యం తయారు చేసింది ప్రవేశపెట్టింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంటూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి గల పోలికను ఎత్తిచూపారు. కల్తీ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారని 35 లక్షల మంది అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ హయాంలో ఆడవాళ్ళను కించి పరిచి విచ్చలవిడిగా బూతులు తిట్టిన వారికి భవిష్యత్తుని, పదవులని ఇచ్చారంటూ ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం నిందితులను కాపాడుతున్నారని విమర్శిస్తున్నారని అలా కాపాడాలసి వస్తే నకిలీ మద్యం కనుక్కోవడానికి యాప్ ఎందుకు తీసుకొస్తారని ఆయన ప్రశ్నించారు. అలాగే మాజీ మంత్రి ఆర్కె రోజా మాట్లాడే భాష దారుణం అన్నారు. జగన్ ఇస్తున్న పథకాలు ఆపేసి ప్రజలను రోడ్డు మీద వేశారని ఆమె అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధితో ముందుకు తీసుకు వెళుతుంటే ఇది చూడలేక వారికి కడుపు మండిపోతుందని ఆయన అన్నారు . రాష్ట్రంలో ఎవరు తప్పు చేసిన చంద్రబాబు నాయుడు



వదిలిపెట్టరని సొంత కార్యకర్తలను జైలుకు పంపిన సంగతి అందరికీ తెలిసిందేనంటూ ఆర్పి చెప్పారు. కూటమి ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఇకనైనా విమర్శలు చేయటం మానుకోవాలని కిరాక్ ఆర్ పి హితవు పలికారు.

# కల్తీ మద్యాన్ని మాఫియాలా నడిపిస్తున్న చంద్రబాబు











కల్తీ మద్యంపై నిరసన ర్యాలీలో డాక్టర్ భార్గవరెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు.

- కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నచంద్రబాబు.
- కల్తీ మద్యం కేసును సీబీఐ కు అప్పగించాలి.
- సత్తెనపల్లి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ భార్గవరెడ్డి డిమాండ్.

**సత్తెనపల్లి,అక్టోబర్ 13(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లిలో వైసీపీ ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై నిరసన ర్యాలీ జరిగింది.వైసీపీ కార్యాలయం నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు అక్క చెల్లెమ్మలతో కలిసి భారీ ర్యాలీతో వెళ్లిఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి..అనంతరం ఎక్సైజ్ సీఐ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా

**సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ....**

ఎన్నికల ముందు నన్ను గెలిపిస్తే సంపద సృష్టిస్తానని ప్రజలను నమ్మబలికి,నేడు చంద్రబాబు కల్తీ మద్యం ఫ్యాక్టరీలను కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తూ వారి సొంత జేబుల్లో సంపదను సృష్టించుకుంటున్నారనీ,కల్తీ మద్యాన్ని ఓ మాఫియాలా నడిపిస్తున్నారనీ,వైసీపీ హయాంలో మద్యంను ప్రభుత్వం విక్రయించడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 10% మద్యం ద్వారా వచ్చిందనీ,నేడు కూటమి ప్రభుత్వంలో 3%కి పడిపోయిందనీ,బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేసి పర్మిట్ రూములు నిర్వహిస్తున్నారనీ,ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారనీ,ప్రశ్నించిన వారిపై రెడ్బుక్ అధికారాన్ని అమలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, 16 నెలల్లోనే కూటమి ప్రభుత్వంలో 15వేల కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగిందనీ,కల్తీ మద్యం కేసులను సిబిఐకి అప్పగించాలని, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని పచ్చ మీడియాలు ప్రజలకు తెలియకుండా చేస్తున్నాయనీ,నిజాలను ప్రజలకు తెలియపరుస్తున్న సాక్షి టీవీ ఆఫీసులపై, విలేకరులపై కూటమి నాయకుల ఆధ్వర్యంలో దాడులు జరుగుతున్నాయనీ,ఈమధ్య ప్రభుత్వ హాస్టల్లో కలుషిత నీరు తాగి విద్యార్థులు అస్వస్థకు గురై ప్రాణాలు కోల్పోయారనీ,ప్రజలకు మంచినీరు అందించడంలో కూడా కూటమి ప్రభుత్వం విఫలమైందనీ, నకిలీ మద్యం విచ్చలవిడిగా తయారుచేసి ప్రజల ప్రాణాలను బలి చేస్తున్నారనీ,కల్తీ మద్యంను అరికట్టేంతవరకు ప్రజల పక్షాన జగనన్న ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు, మహిళా నాయకులు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అక్కా చెల్లెమ్మలు భారీగా పాల్గొన్నారు.






**తాడికొండ,అక్టోబర్ 13(లక్ష్యం)**

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని అతి పురాతనమైన దేవాలయం గంగా భ్రమరాంబా సమేత వీర చెన్న మల్లికార్జున స్వామి శివాలయం గుడిని బాగు చేయించవలసిందిగా సోమవారం గుంటూరులో జరిగిన గ్రీవెన్స్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త రాచపూడి వెంకట నరసింహారావు అధికారులకు విజ్ఞాపన ఇచ్చాడు.ముఖ్యంగా గుడికి రావడానికి భక్తులకు సరైన రోడ్డు మార్గం లేదని వర్షం పడినప్పుడు భక్తులు పూజ చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని పురాతనమైన గుడి అని అర్జీలో ఆయన పేర్కొన్నారు

# ఎన్ఎమ్ఎమ్ఎస్ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉపయుక్తం




స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావుచే ఉచితంగా అందించబడిన %చీవీవీ(చీశ్ఆశీఖశ్రీ వీఝఅం-ఎబఎ-వీవతీఖ్ వాఎష్ట్రశీశ్రీఖతీంష్ట్రఆజూ%) స్టడీ మెటీరియల్ విద్యార్థులుకు ఎంతో ప్రయోజకరమని మాచర్ల మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో యూటిఎఫ్ నాయకులతో కలసి ఎన్ఎమ్ఎమ్ఎస్ స్టడీ మెటీరియల్ బుక్స్‌ను ఎంఈవో సురేష్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్ పరీక్షలు నిర్వహించి, ప్రతిభచూపిన విద్యార్థులకు రూ. 12వేలు స్కాలర్షిప్ నాలుగు ఏండ్ల పాటు రూ. 48వేలను సహాయంగా అందిస్తుందన్నారు. ఈ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు కెఎస్ లక్ష్మణరావు ఉచితంగా అందించే మెటీరియన్‌ను బాగా ప్రాక్టీస్ ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండలం అధ్యక్షులు షేక్. నజీర్, ప్రధానకార్యదర్శి ఆదినారాయణ,కేశవరెడ్డి, ముస్తఫా, కబీర్, విశ్రాంత ఉపాధ్యాయులు కిరీటిరెడ్డి పాల్గొన్నారు.

# నిలిచిన ఎన్టీఆర్ వైద్య సేవలను వెంటనే కొనసాగించాలని పేద ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ నిరసన





**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 13**

విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గత ఏడు నెలలుగా కుటమి ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ కు చెల్లించవలసినటువంటి బకాయిలు చెల్లించలేదని నెపంతో గత శుక్రవారం 10వ తేదీన ఎన్టీఆర్ వైద్య సేవలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ లో కొనసాగించడం లేదు అని చెప్పి చేతులెత్తేయడం జరిగిందని దీనివలన పేద మధ్యతరగతి ప్రజలు వారు వైద్యం పొందడంలో తీవ్రమైన ఇబ్బందులక గురవుతున్నారని ఈ జిల్లాలో 62 హాస్పిటల్ ఎన్టీఆర్ వైద్య సేవలు అందించగా అందులో 27 హాస్పిటల్స్ మేము చేయలేము అని చెప్పి చేతులెత్తేసారని వెంటనే కార్పొరేట్ హాస్పిటల్ కి చెల్లించవలసినటువంటి బిల్లులను చెల్లించి ఎన్టీఆర్ వైద్య సేవలను కొనసాగించాలని అలాగే ఈ హాస్పిటల్స్ కి చెల్లించే డబ్బులు వేలకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండాఆరోగ్యం అనేది ప్రజల యొక్క ప్రాథమిక హక్కు ఈ హక్కుని కాపాడడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అలాగే ఈ కార్పొరేట్ హాస్పిటల్ కి చెల్లించేటువంటి డబ్బులు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఆసుపత్రులు నిర్మించి మౌలిక వైద్యం కల్పిస్తే పేద ప్రజలకు మరింత సౌకర్యవంతమైనటువంటి నాణ్యమైన వైద్యం అందించడానికి అవకాశం ఉంటది కాబట్టి ఆ దశగా ప్రభుత్వాలు ఆలోచించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెయ్యల నాగభూషణరావు , మన్మధరావు, క్షేత్ర పాల్ రెడ్డీ ,పార్టీ జిల్లా సమితి సభ్యులు సిహెచ్ కాసుబాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పుష్పలత, మత్స్య కార్మిక సంఘం నాయకులు కోడా వజ్రం, మీసాల శ్రీనివాస్, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుపల్లి నల్లయ్య , అరిలోవ సి పీ ఐ పార్టీ శాఖ కార్యదర్శి లక్ష్మణరావు, అత్తిలి రవి ,తదితరులు పాల్గొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం ,14-10-2025

# వసతి గృహాల్లో కనీస వసతులు తప్పనిసరి

## - వందశాతం ఉత్తీర్ణతకు యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా






**నరసరావు పేట అక్టోబరు 13 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల్లో భోజనం, తాగు నీరు, వసతులు, ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యం వంటి కనీస వసతుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంరంక్షణే ప్రప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా, వివిధ రకాల జ్వరాలు నమోదైతే ఎలా స్పందించాలో తెలుపుతూ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. కాచి వడగట్టిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరిచి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో మూడు రోజుల్లోగా తాగు నీటి పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలన్నారు. బయటినుంచి ఆహార పదార్థాలను నిషేధించాలన్నారు. వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. వసతి గృహాల్లో పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నిర్బంధ విద్యను అభ్యసించే హాస్టల్ విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఫెయిల్ అవ్వకూడదన్నారు. వంద శాతం పాస్ పర్సెంటేజీ సాధించేందుకు రిసోర్స్ గ్రూపు ఏర్పాటు చేసి అత్యున్నత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుల మార్గాలు అందరు ఉపాధ్యాయులు ఫాలో అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీఎంహెచ్వో రవి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## శారద హైస్కూల్ ఎదురు కల్వర్టు నిర్మాణం

# ఆనందం వ్యక్తం చేసిన స్థానికులు



**చిలకలూరిపేట అక్టోబర్ 13 లక్ష్యం న్యూస్**
మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు శారద హైస్కూల్ ఎదురుగా కల్వర్టు,రోడ్డు నిర్మాణం జరుగుతుందని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్,నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు పిల్లి కోటి అన్నారు. పిల్లి కోటి మాట్లాడుతూగత గవర్నమెంట్లో అభివృద్ధి శూన్యం, అరాచకం రాజ్యమేలింది,శారద హై స్కూల్ ఎదురుగల కలవర్టర్, రహదారి వల్ల రాకపోకలకు ఎన్నో విధాలుగా ఇబ్బందులు గురవుతుంటే ప్రతిపాటి దృష్టికి తీసుకువెళ్తే తక్షణమే కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించి పనులు చేయిస్తున్నారని గత ఐదు సంవత్సరాలు మాయమాటలు చెప్పి అరాచకం రాజ్యమేలిందని అందుకే జగన్ రెడ్డి11 సీట్లకి పరిమితమయ్యాడని, అయినావారి నాయకుల వ్యవహార శైలి ఇంకా మార్చుకోలేదని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తే చూసి ఓర్చుకోలేక ఎన్నో విధాలుగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు అన్నారు. వీరితోపాటు యూనిట్ ఇంచార్జ్ పిల్లి లెనిన్, వార్డు అధ్యక్షులు గేరా రాము ,వార్డు సెక్రటరీ వడ్డాణీ యాహోశివ, కొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వార్డు ప్రజలు శారద హై స్కూల్ లో చదువుకునే విద్యార్థులు, టీచర్స్ అక్కడ నివసించేవారు టిడిపి నాయకుల్ని అభినందిస్తూ ప్రతిపాటి పుల్లారావు కి ధన్యవాదాలు తెలిపారని పిల్లి కోటి అన్నారు.

## కొల్లిపర మండలంలో విచ్చలవిడిగా దొంగతనాలు



**కొల్లిపర అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో ఈరోజు మధ్యాహ్నం దొంగతనం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలో నివసిస్తున్న జొన్నల జాన్ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అను అతను తన ఇంట్లో నిద్రిస్తూ ఉండగా ఐరన్ మెస్ కట్ చేసి డోర్ లాక్ తీసుకుని నిందితుడు ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్నటువంటి ల్యాప్టాప్, మొబైల్ ఫోను, బ్యాగ్ లో ఉన్నటువంటి వెండి వస్తువులు, నగదును దొంగలించుకుని వెళ్లినట్టు జాన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది.

# సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ కు ఘన సన్మానం ..

**మాచర్ల, అక్టోబర్ 13: లక్ష్యం**
సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్‌కు ఘన సన్మానం లభించింది. పాత్రికేయ రంగంలో ఆయన ఎన్నో ఏళ్లుగా చేసిన సేవలను గుర్తిస్తూ, ఇటీవల హైదరాబాద్ బిర్లా మందిర్‌లో శ్రీశ్రీ కళావేదిక సంస్థ జాతీయ ప్రతిభా పురస్కారం ప్రధానం చేసింది. ఈ సందర్భంగా మాచర్ల పట్టణం 25వ వార్డులో ఆదివారం రాత్రి మాల మహానాడు నియోజకవర్గ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.సంఘ అధ్యక్షుడు చింతమళ్ల శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డ చంద్రశేఖర్, పెద్దలు బొమ్మళ్ల వెంకట్రావు, దార్ల వేణు, చింతమళ్ల అడవి రాముడు, అంజిల తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసుడు అయిన తమ సోదరుడు పగిడిపల్లి విజయ్ జాతీయస్థాయిలో పురస్కారం అందుకోవడం తమ జాతికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత



శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సన్మాన కార్యక్రమంలో బుట్టి మారుతి, దొడ్డ కృష్ణ, నరేష్, వెంకటేష్, పగిడిపల్లి పున్నారావు, కొమ్ము విజయ్, దాసరి ముక్కంటి, సవరయ్య, రఘు, ప్రసాద్, వేముల ధనలక్ష్మి, మందుల విజయలక్ష్మి, దాసరి శిరీష, దొడ్డ రమణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట

## మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నిరసన

**చిలకలూరిపేట అక్టోబర్ 13 లక్ష్యం న్యూస్**
ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ) పోరుబాట పట్టింది. మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేసి, అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నకిలీ మద్యం విక్రయాలు పెరిగిపోయాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమగ్ర దాడులు, కఠిన చర్యలు పట్టణంలోని వైన్ షాపులు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూములు, బార్ షాపులపై ఎక్సైజ్ శాఖ పూర్తి స్థాయిలో రైడ్స్ నిర్వహించి, బాధ్యులందరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసిన సిట్ లో ఉన్నది పాత అధికారులే కాబట్టి, వారు తమకు న్యాయం చేస్తారని ప్రజలు నమ్మలేరని ,ఈ నకిలీ మద్యం విక్రయాలపై సీబీఐ తో తక్షణమే విచారణ జరిపించాలని,నకిలీ మద్యం సేవించి చనిపోయిన వారి కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించాలని , వైన్ షాపుల కేటాయింపుల్లో ప్రైవేట్ వ్యక్తులకు/షాపులకు జరిగినటువంటి అవకతవకలు మరియు అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే తొలగించాలని ,ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం షాపులు అన్నింటినీ తిరిగి ప్రభుత్వ ఆధీనం (గవర్నమెంట్ కిందే) కొనసాగించాలని , ఉన్నటువంటి బెల్ట్ షాపులు, పర్మిట్ రూములు అన్నీ కూడా ఎత్తేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని , గుళ్లు, బడులు, పబ్లిక్ ప్లేస్‌ల వద్ద వైన్ షాపులు, బార్ లైసెన్సులు ఇచ్చి నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, వీటిని తక్షణమే రద్దు చేయాలని కోరారు.

### మహిళలకు విజ్ఞప్తి

విడదల రజిని మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళలందరికీ ఒక విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం




వచ్చాక నకిలీ మందు విక్రయాలు సగానికి సగం పెరిగాయని ఆరోపించారు. కాబట్టి మహిళలందరూ బాధ్యత తీసుకొని, తమ ఇళ్లలోని మరియు సమాజంలోని మగవారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ నకిలీ మద్యం తాగితే చనిపోయే ప్రమాదం ఉందని, ఆరోగ్య సమస్యలు, ఆర్గాన్స్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించాలని కోరారు. ఈ నకిలీ

# అన్న క్యాంటీన్ నీ పరిశీలించిన చదలవాడ




**నరసరావుపేట అక్టోబర్ 13 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మార్కెట్ సెంటర్లో గల అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు అక్కడ ఉన్నటువంటి భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు అన్న క్యాంటీన్ లో ఐదు రూపాయలకే మంచి భోజనం ఏర్పాటు చేసింది మన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని అన్నారు అనంతరం మార్కె సెంటర్లోని వివిధ దుకాణాల వద్ద చిరు వ్యాపారస్తులతో ముచ్చటిస్తూ జీఎస్టీ పై అవగాహన కల్పించారు దాదాపు గంటన్నర సమయం పాటు మార్కెట్లో వివిధ సమస్యలపై జనాల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల సమస్యలపై వాటి విని పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తా అంకమ్మ చౌదరి, క్రాంతి, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# మాల మహానాడు నేత అరుణ్ కుమార్ కు ఎమ్మార్పీఎస్ హెచ్చరిక

**గుంటూరు అక్టోబర్ 13 లక్ష్యం ప్రతినిధి**
గుంటూరు రూరల్ తురకపాలెం లో చెక్కుల పంపిణీ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులు ను దూషించిన మహానాడు నేత అరుణ్ కుమార్ పై చర్యలు చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. అలాగే ఆయన స్థానిక ఎమ్మెల్యే,మాజీ జిల్లా కలెక్టర్ రామాంజనేయులు కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, రాష్ట్ర ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేజెండ్ల సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులు ను యూజ్లెస్ ఫెలో అంటూ దూషించడాన్ని వాళ్లు ఖండించారు. వెంటనే ఆయన రామాంజనేయులు కు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ. జాతీయ ప్రధాన కార్యదర్శి హరికృష్ణ హెచ్చరించారు. దళితుల మధ్య ఐక్యతను దెబ్బతీయవొద్దని కోరారు. రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా సేవే




పరమావధిగా ఐఏఎస్ గా, జిల్లా కలెక్టర్గా పనిచేసి నేడు ప్రతిపాడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న రామాంజనేయులు పై తురకపాడులో కేంద్రమంత్రిసమక్షంలో అమర్యాదగా మాట్లాడడాన్ని సహించబోమని వెంకటేశ్వరరావు మాదిగ, హరికృష్ణ, సుబ్బారావు హెచ్చరించారు. వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు మంచి అవకాశం-ఎంపీడీఓ జీ కాశయ్య



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ జీ కాశయ్య.

**నకరికల్లు,అక్టోబర్ 13(లక్ష్యం న్యూస్):**
జీఎస్టీలో భాగంగా నకరికల్లు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి.కాశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపు జరిపి మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దీనిలో భాగంగా నిత్యావసర సరుకులు, స్టేషనరీ తదితర సామాగ్రిపై జీఎస్టీ తగ్గింపు వచ్చిందన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లపై కూడా జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేవీ శివప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ కె.సురేష్,మండల్ పరిషత్ జూనియర్ అసిస్టెంట్ వి. ఎస్. ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ కొండవీటి లక్ష్మి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుండి బైక్ ర్యాలీ నిర్వహించడమైనది.

